క్లుప్తంగా

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎంపీపీ

జహీరాబాద్: యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్గోల్ గ్రామంలో కాంగ్రెస్ నేత మోహన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి టోర్నీల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. అనంతరం గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనింటి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, నర్సింహులు, నర్సింహారెడ్డి, మక్సూద్, జమీల్, అక్బర్, మల్లికార్జున్, నాగిరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బీమా చెక్కును అందజేస్తున్న జీఎం

జిన్నారం(పటాన్‌చెరు): బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీ బ్యాంకు జీఎం సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం సుబ్రహ్మణం మాట్లాడుతూ ఏపీజీవీ బ్యాంకు ద్వారా అనేక సేవలను అందిస్తున్నామని తెలిపారు. బీమాతో పాటు తగిన లోన్‌లను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం ఓ వినియోదారురాలికి మంజూరైన బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం గోపాల్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రాజునాయక్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం



సుబేదార్‌లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 33 బెటాలియన్ ఎన్‌సీసీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ 33 బెటాలియన్ సుబేదార్ మేజర్ సురేందర్‌గురుంగ్ మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరడం ద్వారా చక్కటి క్రమశిక్షణ, ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు జాకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉన్నవారికి ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్‌ను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అనంతరం సుబేదార్‌లను సన్మానించారు. కార్యక్రమంలో సుబేదార్ మంగత్‌సింగ్, సుబేదార్ అచ్చర్‌సింగ్, హవల్దార్ రాకేశ్‌కేశి, ఉపాధ్యాయులు మదన్‌గోపాల్, రేణుక, గోవర్ధిని, ప్రవీణ, హేమలత, పుణ్యానాయక్, సత్యనారాయణ, నాగేశం పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



విరాళాన్ని అందజేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని మాదారం గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భార్గవ్, నాయకులు రాజుగౌడ్, సీతారం, రాజుసింగ్, లక్ష్మణ్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు

ప్రభుత్వ కాలువ భూమిని కాపాడండి

నారాయణఖేడ్: నిజాంపేట్ మండలంలోని మల్హార్‌పూర్ శివారులోని ర్యాలమడుగు పెద్దచెరువు కాలువకు సంబంధించిన ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాచేసుకుని కొందరు విక్రయానికి యత్నిస్తున్నందునా భూమిని కాపాడాలని కోరుతూ వెంకటాపూర్‌కు చెందిన రైతులు మల్‌గొండ, సంతోష్‌గొండ, వైజ్యనాథ్ నీటిపారుదలశాఖ ఈఈ భీమ్‌కు ఫిర్యాదు చేశారు. తమ పట్టాభూమి మల్హార్‌పూర్ శివారులోని సర్వేనెంబరు 11, 12లో ఉందని తెలిపారు. మధ్యలో ఉన్న సర్వేనెంబరులోని రెండెకరాల భూమి ర్యాలమడుగు పెద్దకాలువకు సంబంధించిందని పేర్కొన్నారు. కొత్త పాసుపుస్తకంలో ఆ భూమి ఇతరుల పేరు మీదకు మారగా విక్రయానికి యత్నిస్తున్నారని వాపోయారు. విచారణ జరిపి ప్రభుత్వ భూమి కాపాడాలని కోరారు.

దళితుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు: దళితబంధు యూనిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: దళితుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బచ్చుగూడెం గ్రామానికి చెందిన ఆరుగురికి దళితబంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గవ్యాప్తంగా మూడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 100 మంది లబ్ధిదారులకు రూ.10లక్షల విలువైన యూనిట్లను అందజేసినట్లు తెలిపారు. యూనిట్లు పొందిన లబ్ధిదారులందరూ విజయవంతంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ, జెడ్పీటీసీ సుప్రజ, సర్పంచ్ సుమతి, ఎంపీటీసీ బిక్షపతి, ఎంపీడీఓ బన్సీలాల్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు..

రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందనన్నారు. సేవాదృక్పథం, సోదరభావాలు మత సామరస్యాన్ని చాటి చెప్పే ఈ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జిన్నారం(పటాన్‌చెరు): అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారంలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన ఈద్గాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనాస్థలాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు వెంకటేశంగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈద్గా కమాన్ ప్రారంభం

రామచంద్రపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయికాలనీలో ఎమ్మెల్యే రూ.3లక్షల సొంత నిధులతో నిర్మించిన ఈద్గా కమాన్‌ను శుక్రవారం శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎల్ఐజీ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. అదేవిధంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఈద్గాలో బీఆర్‌ఎస్ నాయకులు సోహైల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు సింధుఆదర్శ్ రెడ్డి, పుష్పనాగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



హత్నూర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



పటాన్‌చెరు టౌన్ : ఇఫ్తార్‌విందులో నీలం మధు

హత్నూర(సంగారెడ్డి): మైనారిటీల సంక్షేమానికి కృషి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దౌల్తాబాద్‌లో ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్‌లో షాదిఖాన నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తామని హామీనిచ్చారు. మైనార్టీలు రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపీటీసీలు వీరేశం, విఠల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సురేశ్‌షెట్కార్ ఆధ్వర్యంలో..

నారాయణఖేడ్: పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జెడ్పీ ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు నగేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యుడు శంకరయ్యస్వామి, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు రషీద్, తాహెర్, అశ్వాక్‌అలీ, బాల్‌కిషన్, సాగర్‌షెట్కార్, వీరశెట్టి, సాయిలు, సాయిలుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రంజాన్ మాసం పురస్కరించుకుని ఇస్నాపూర్‌లోని జయ బాలజీ ఫంక్షన్ హాల్‌లో ఇస్నాపూర్, ముత్తంగి, చిట్కుల్, లక్డారం, రుద్రారం, పాశమైలారం, క్యాసారం గ్రామాలకు చెందిన ముస్లింలకు ఇఫ్తార్ విందులో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తెలిపారు. అనంతరం నీలం మధు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఎన్‌ఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

జీకాట్ ఎండీ వసంత్ ఆధ్వర్యంలో..

జహీరాబాద్ టౌన్: రైతు ఉద్యమ నాయకుడు, గ్రామోదయ చాంబర్ ఆఫ్ కామర్స్ టెక్నాలజీ (జీకాట్)ఎండీ ఢిల్లీ వసంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



రాయికోడ్: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

రాయికోడ్(అందోల్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం రాయికోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం రంజాన్ సందర్భంగా ముస్లింలకు దుస్తులను అందజేశారు. అదేవిధంగా ఆత్మకమిటీ చైర్మన్ విఠల్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మమత, జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, వరం ఉపాధ్యక్షుడు తుకారామ్, బీఆర్‌ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

రంజాన్ కానుకల అందజేత



రంజాన్ కానుకలను అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది ముస్లింలకు శుక్రవారం రంజాన్ కానుకలను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై రంజాన్ కానుకలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు హుస్సేన్, ఇందెల సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బాస్, దత్తాత్రేయ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న కల్లుగీత కార్మికులు

సంగారెడ్డి టౌన్: నాగులపల్లి గ్రామంలో కల్లు దుకాణంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అశోక్ గౌడ్ కల్లు దుకాణంపై అదే గ్రామానికి చెందిన కోర్పూల్ రామచందర్, పెద్ద గొల్ల రాములు, చలిగంజి నర్సింహులు దాడి చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా నాయకులు ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చింతా ప్రభాకర్ జన్మదినం



సంగారెడ్డి మున్సిపాలిటీ: కేక్ కట్ చేస్తున్న చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: టీఎస్‌హెచ్ డీసీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదినం వేడుకలు శుక్రవారం పట్టణంలోని ఐబీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి చింత ప్రభాకర్ కేక్ కట్ చేశారు.

సదాశివపేటలో...

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చేనేత పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ జన్మదినాన్ని శుక్రవారం సదాశివపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్‌చైర్మన్ చింత గోపాల్, కోఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, ఆకుల శివకుమార్, గుండు రవి, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్, ఇంద్రమోహన్‌గౌడ్, ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులు చింత ప్రభాకర్‌ను సన్మానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహగౌడ్

హత్నూర(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ నరసింహగౌడ్ అన్నారు. మండల పరిధిలోని సాదుల్లానగర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నరసింహగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకనాథం, సర్పంచ్ భాస్కర్‌గౌడ్, దాతలు శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్, ప్రభుగౌడ్, సాయి, విద్యాకమిటీ చైర్మన్ మల్లేశం పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బసవ జయంతికి ఏర్పాట్లు పూర్తి

జహీరాబాద్ టౌన్: విశ్వగురువు బసవేశ్వరుని జయంతికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతి, వర్ణ, వర్గ వివక్షతను రూపుమాపి సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన బసవేశ్వరుని భక్తులు ప్రతి ఏడాది బసవ జయంతి ఘనంగా జరుపుకుంటారు. లింగాయత్ సమాజ్, రాష్ట్రీయ బసవదళ్ ఆధ్వర్యంలో వేరువేరుగా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ మేరకు నాగులకట్ట వద్ద అనుభవ మంటపం, దత్తగిరి కాలనీలోని బసవ మంటపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. 22న బసవేశ్వర మందిరంలో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తారు. 23న ధ్వజారోహణం, 8 గంటలకు సామూహిక ప్రార్థన అనంతరం వచన తత్వానుభవం, లింగాయత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్‌ర్యాలీ ఉంటుంది. రాష్ట్రీయ బసవదళ్ ఆధ్వర్యంలో బసవ మంటపం నుంచి సాయంత్రం శోభ యాత్ర ప్రారంభమవుతుంది. బసవ జయంతిలో ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు లింగాయత్ సమాజ్, రాష్ట్రీయ బసవదళ్, అక్కనబళగ నాయకులు పేర్కొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

బసవ జయంతి సందర్భంగా దత్తగిరి కాలనీలోని బసవ మంటపంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, రక్తదానం చేసేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యమించాలి



మాట్లాడుతున్న సాగర్

కొండాపూర్(సంగారెడ్డి): స్వాతంత్య్ర సమరయోధులు భగత్‌సింగ్, రాజగురు, సఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్‌ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాగర్ అన్నారు. సంగారెడ్డిలో నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్ఐ విద్య వైజ్ఞాన శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్ఐ చేసే పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిప్ ఇవ్వకుండా ప్రభుత్వాలు విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించే దిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, సహాయ కార్యదర్శి రాజేష్, శ్రీవాణి, స్రవంతి, మల్లేష్, హరీష్, దుర్గప్రసాద్, మైపాల్, నితిన్, విష్ణుప్రసాద్, మహేష్, వంశీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): ప్రజాసంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర చేనేత పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో రూ.70 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు అకుల శివకుమార్, చౌదరి ప్రకాశ్, విద్యాసాగర్‌రెడ్డి, విశ్వనాథం, ఇంద్రమోహన్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ కోడూరి అంజయ్య, ఇంజనీర్ రాజేష్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

జన జాతరను జయప్రదం చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 26న నిర్వహించే పూలే, అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డిలోని అంబేడ్కర్ భవన్‌లో జనజాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం, దళిత బహుజన సామాజిక సంఘాల నాయకులు అనంతయ్య, బీరయ్యయాదవ్, జైపాల్‌నాయక్, అడ్వకేట్ రామారావు యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, దుర్గప్రసాద్, జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కూలీల సంఖ్య పెంచాలి**

మునిపల్లి(అందోల్): ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ అంజలిదేవి గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బుదేరా, మేళసంగ్యం, లింగంపల్లి, బొడ్పట్‌పల్లి, తాటిపల్లి, మన్‌సాన్‌పల్లి తదితర గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలలోని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

◆ **పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలి**

పటాన్‌చెరు టౌన్: గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదో తరగతి తెలంగాణ గురుకుల ప్రవేశానికి ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

◆ **23న ఎంట్రెన్స్ ఎగ్జామ్**

జిన్నారం(పటాన్‌చెరు): గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు ఈనెల 23న ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు 400 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

◆ **సమస్యల పరిష్కారానికి చర్యలు**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ పుష్పనగేశ్‌యాదవ్ అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీవాసులతో కలిసి శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.50లక్షలతో చేపట్టనున్న పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ బాలయ్య, నాయకులు బూరుగుగడ్డ నగేష్, కాలనీ అధ్యక్షుడు శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

◆ **చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జిన్నారం(పటాన్‌చెరు): చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుమ్మడిదల ఎంపీపీ సద్ది ప్రవీణ సూచించారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వినోద్, చక్రపాణి పాల్గొన్నారు.

◆ **గుర్తింపులేని పాఠశాలలను రద్దు చేయాలి**

జహీరాబాద్: గుర్తింపు లేకుండా కొనసాగుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు గుర్తింపు లేకపోవడంతో ఇటీవల 8మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయలేకపోయారని గుర్తు చేశారు. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్‌పై యాజమాన్యాలు కావాలనే బురద జల్లుతున్నాయని విమర్శించారు.

◆ **రంజాన్ దుస్తుల పంపిణీ**

కంగ్టి(నారాయణఖేడ్): రంజాన్ పండగ పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని రాసోల్ గ్రామ సర్పంచ్ సాయిలు ముస్లింలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లింలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

◆ **స్థానికంగా ఉండని ఓటర్ల పేర్లు తొలగిస్తాం**

జోగిపేట(అందోల్): స్థానికంగా ఉండని ఓటర్ల పేర్లను తొలగిస్తామని అందోలు తహసీల్దారు వెంకటేశం అన్నారు. మండలంలోని జోగిపేటలో శుక్రవారం తహసీల్దారు అధ్యక్షతన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ఓటరు నమోదు, ఓటర్లకు చైతన్యం కల్పించడం, జాబితాలో మార్పులు, చేర్పులపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికలు) చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, వైఎస్సార్‌టీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి రంగల్ల రమేష్, బహుజన్ సమాజ్ పార్టీ అందోల్ నియోజకవర్గం ఇన్‌చార్జి దాసరి దుర్గయ్య పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని చాప్టా(కే) గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సవిత బస్వప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. దశలవారీగా పనులను చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటోరైటప్:

◆ **కొనుగోలు కేంద్రంలోనే విక్రయించండి**

కంగ్టి(నారాయణఖేడ్): పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని జమ్గి(బీ) క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి సంధ్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొద్దుతిరుగుడు పంటను దళారులకు అమ్మడంతో ప్రతీ క్వింటాలుకు రూ2వేలకు పైగా రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ నెల 21వ తేది నుంచి 30 వరకు రాయ్‌కోడ్‌లో నిర్వహించే కొనుగోలు కేంద్రంలో రైతులు తమ పంట అమ్ముకొని లబ్ధిపొందాలని, ఆన్‌లైన్‌లో నమోదై ఉన్న రైతుల పంట మాత్రమే కొనుగోలు చేస్తారని ఏఈఓ తెలిపారు. సంబంధిత రైతులకు పర్మిట్లు సైతం జారీ చేయనున్నటు పేర్కొన్నారు.

◆ **ఐకేపీ వీఓఏలపై కఠినత్వం తగదు**

నారాయణఖేడ్: ఐకేపీ వీఓఏలపై ప్రభుత్వానికి కఠినత్వం తగదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐకేపీ వీఓఏలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు.


◆ **శాంతినగర్‌లో కంటివెలుగు శిబిరం**

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని శాంతినగర్ 11వ వార్డులో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు వార్డు ప్రజలకు కంటిపరీక్షలను నిర్వహించి అవసరమైనవారికి మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత, బీఆర్‌ఎస్ నాయకులు తులసీదాస్‌గుప్తా, విజయ్‌కుమార్, వెంకట్‌సాగర్ పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



జోగిపేట: చెవిలో పువ్వుతో నిరసన..



కొండాపూర్: నిరసన తెలుపుతున్న వీఓఏలు

జిన్నారం(పటాన్‌చెరు): ఐకేపీ వీఓఏలకు ఉద్యోగ భద్రతను కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధా డిమాండ్ చేశారు. జిన్నారంలో ఐకేపీ వీఓఏల దీక్షా శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డె కష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): సీఎం కేసీఆర్ గద్దె దిగడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్వాడ సంగప్ప అన్నారు. శుక్రవారం కల్హేర్, సిర్గాపూర్‌లో ఐకేపీ వీఓఏల సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సాయిరాం, వీఓఏలు బాలయ్య, శివరాం, నాగరాజు, జబ్బర్, మమత పాల్గొన్నారు.

ఝరాసంగంలో...

సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో వీఓఏలు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో ఐకేపీ వీఓఏల నిరసన..

జోగిపేట(అందోల్): ఐదు రోజులుగా వీఓఏలు చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం వినూత్నంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. వీఓఏల శిబిరాన్ని బీఎస్పీ అందోలు నియోజకవర్గ ఇన్‌చార్జి బుచ్చయ్య సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మోహన్, ఐకేపీ వీఓఏల అందోలు అధ్యక్షులు మల్లయ్య, వీఓఏలు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి..

కొండాపూర్(సంగారెడ్డి): వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా ఐకేపీ కార్మికులు వీఓఏలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ఐకేపీ వీఓఏల మండల ప్రధాన కార్యదర్శి శీను పాల్గొన్నారు.